

# ★ పొరబాటు ★

రచన: ప్రనీల్

★

'సందేహం లేదంటే సందేహం లేద'న్నారు మా వీధిలో వాళ్లు.

'వాడికి పిచ్చి లేదని ఎవడంటాడో చూస్తా'మని గుండె విరిచారు కొందరు. 'వాడికి పిచ్చి లేకపోతే ప్రపంచంలో పిచ్చి ఎవడి కన్నారు' వకీళ్లు. 'తప్పకుండా పిచ్చే' నన్నారు మా వీధిలో వైద్యులు, వారి మాటను ఎదుర్కోటానికి ఎవ్వరికీ ధైర్యం చాలదని తెలిసి 'నిజమే'నంటూ వొప్పుకున్నారు ముసలాళ్లు, వాళ్ల యాభై అరవై ఏళ్ల అనుభవాన్ని ఆధారం చేసుకొని.

అతను నిజంగా పిచ్చివాడేనా? అనే అనుమానం నా కొక్కడికే తట్టింది. కారణం మరేం లేదు. నేను వకీల్ని, వైద్యుడ్ని, ముసలాణ్ణి కాకపోవటం, కథకుణ్ణి అని చెప్పుకొని తిరగటం.

ఆ సాయంత్రం కాళ్లు పిచ్చాసుపత్రికి లాక్కెళ్లాయి. అధికారుల ఉత్తర్వుతో అతన్ని చూడటానికి అవకాశం దొరికింది. అతని పిచ్చి అపాయకరమైన పిచ్చి కాదు. కొట్టడు, రక్కడు, పీకడు కేక లెయ్యడు.

మెల్లగా అతని గది దగ్గరికి వెళ్లాను. ఒక మూల కూర్చొని షెల్లీ చదువుకుంటున్నాడు. మేమిద్దరం ఒక వీధిలో వున్నా అతనికీ నాకు స్నేహితం లేదు. ఒక విధంగా పరిచయమని చెప్పచ్చు. నా లాగనే అతను ఆ వీధిలో గది అద్దెకు తీసుకొని వుంటున్నాడు. అతడివుద్యోగ మేమిటో మొదట నాకర్థం కాలేదు. కాఫీ హోటల్లో ఒక రోజున కలుసుకొని తాను చిత్రకారుణ్ణని చెప్పాడు. నాకు అతను అంతమాత్రమే తెలుసు. అతని పేరుకూడా తెలియదు.

చేసౌజ్ఞ చేస్తే వరండాలో కొచ్చాడు. చూడటానికి మామూలుగానే వున్నాడు. తనకు పిచ్చని ఎందుకన్నారని అడిగితే చెప్పుకొచ్చాడు.

'...మొన్న ఆ హాల్లో నాటకం వేసినరోజున మీరు రాలేదనుకుంటాను. ఆ రోజు నాటకం కృష్ణ తులాబారం. మన వీధిలో వాళ్లు చాలా మంది అక్కడవున్నారు. నేనూ ఓ రెండు రూపాయల టిక్కట్టు కొని అక్కడ కూర్చున్నాను. నాటకం మొదలెట్టారు. రుక్మిణీదేవి పాతివ్రత్యంతో, సత్యభామ గోలతో, నారదుడి పాటలతో, కృషుడు త్రాసులో తన 170 పౌన్ల బరువును కూలదోసేంతవరకు నాటకాన్ని నెట్టుకొచ్చారు.

నా ముందర కుర్చీలో మనిషి సిగరెట్టు కాల్చి నిప్పుపుల్ల కింద పారేశాడు. అది ఇంకా వెలుగుతూనే కిందపడ్డది. నా బూటు కాలు ముందరికి పోనిచ్చి ఆర్పేసాను. ఆ పుల్లే వెలిగి కుర్చీకి అంటుకొని, హాలంతా నిప్పంటుకున్నట్లయితే! అని అనిపించింది. నాటకం చూడ్డొచ్చిన ఈ మనుష్యులూ, పిల్లలు, ఆడవాళ్లూ ఏమౌతారో అనుకున్నాను. ఈ నిప్పంటుకోవటం అనే భావం నా మెదడులో ఎప్పుడైతే ప్రవేశించిందో అప్పణ్నుంచి అది పూర్తిగా మెదడుని ఆక్రమించుకొంది. 'హాలు నిప్పంటుకుంది' అని గట్టిగా అరిస్తే ఏమి జరుగుతుందో? నవ్వొచ్చింది. మళ్ళీ అరవాల్నని అనిపిం


జమున
మూలికామలాం

పుండ్లు, కోతలు, కాల్పులు, గజ్జి, మొదలయిన చర్మవ్యాధులను మాన్పుటలో అసమానమై, హిందూదేశమంతటా ఖ్యాతిగాంచినది. అన్నిచోట్ల దొరుకును

పెద్దడబ్బీ రు. 0-12-0 చిన్న డబ్బీ రు. 0-2-6

తయారుచేయువారు:

సి. శే. కెమికల్ వర్క్సు, గుంతకల్ (ఇండియా)



# యుద్ధానంతర పునర్నిర్మాణం మీతోనే ప్రారంభం కానివ్వండి

యుద్ధానంతరపు ప్లానులతో ప్రపంచమంతా పని కలిగియున్నది. మీకు కూడా మీ స్వంత ప్లాను ఉండవలెను:—మీ స్వస్థలంకోసం, కుటుంబంకోసం, మీ కోసమున్ను.

కాని, ప్లానులను నిర్వహించడానికి ధనము ఖర్చవుతుంది. ఆ డబ్బును కూడిక చేసి నిల్వ చేయడానికీ, భద్రమైన పెట్టుబడిలో పెట్టడానికీ ఇదే సమయము.

**మిగిల్చిన డబ్బుతో ఏమి చెయ్యాలి?**

నూటికి మూడు వడ్డీవచ్చే విక్టరీలోన్ లో డబ్బు పెయ్యండి. మీ డబ్బుకు ఏమీ ఫర్వాలేదు. పూర్తి భద్రతగలదు. ఇండియా ఐశ్వర్యం యొక్క ప్రాపు గలదు. ఎప్పుడైనా సులువుగా ఈ ఋణపత్రాలను అమ్ముకోవచ్చును. అర్ధ సంవత్సరానికొకసారి చొప్పున వడ్డీవస్తుంది. మీరు పెట్టిన అసలు సొమ్ము 1957 లో వాపసు తీసుకో వచ్చును.

**మన దేశానికి సహాయం చేయడమెలాగు?**

ఇప్పుడే కూడబెట్టి నిల్వచెయ్యండి. విక్టరీలోన్ కు డబ్బు పెట్టండి. వస్తువుల ధరలు తక్కువగానే ఉండేటట్లు చెయ్యడానికి ఇది తోడ్పడును. మీ స్వంత డబ్బుకు భవిష్యత్తులో విలువ ఎక్కువ అయ్యేటట్లు చేయును. యథార్థంగా, ప్రతీ వారికీ ఇది తోడ్పడును. దీని వల్ల అందరికీ సహాయం కలుగును.

**ఈ ఋణము గురించి త్వరగా తెలుసుకోగల సూక్ష్మవివరాలు:-**

1. ఈ ఋణపత్రాలు అసలు ఖరీదుకు ఇవ్వబడును. 1957 సెప్టెంబరు 1వ తేదీన మీ సొమ్ము మీకు వాపసువచ్చును.
2. మళ్లీ ప్రకటన చేయబడు వరకు ఈ ఋణపత్రాలు అమ్మకానికి ఉండును.
3. అర్ధ సంవత్సరానికి ఒకమారు చొప్పున, మార్చి 1-వ సెప్టెంబరు 15-వ వడ్డీ ఇవ్వబడుచుండును.
4. ఈ ఋణపత్రాలు కొనడం సులువు. మీ బ్యాంకు వారికిగాని, బొంబాయి, కలకత్తా, మద్రాసు, ఢిల్లీ, కాన్పూరుల లోని ఏ రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియాకుగాని, తక్కినచోట్ల ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలకుగాని, ఏ గవర్నమెంట్ ట్రెజరీకిగాని దరఖాస్తు చేయుడు.

## తక్కువ ఖర్చు చెయ్యండి—ఎక్కువ మిగిల్చి కూడబెట్టండి

# 3% విక్టరీ లోన్ 1957కు

## డబ్బు పెట్టుబడి పెట్టండి.

ఇండియా ప్రభుత్వపు ఆర్థికశాఖ వారి ప్రకటన. AAA1162 TG

చింది. మాట నాలిక చివరవరకు వచ్చింది. గొంతులో గుట గుట కొట్టుకుంది. అరవబోయాను. మళ్ళీ ఆప గలిగాను. ఆ భావాన్ని మరిచిపోదామని ప్రయత్నించాను. కాని లాభం లేకపోయింది. మరే సంగతి తలుచుకున్నా, ఆ సంగతి ఆఖరికి నిప్పుతో సంబంధం కల్పించుకొని అక్కడ ఆగిపోతున్నది. మాట నోట్లో కొచ్చేస్తున్నది. పళ్లు గట్టిగా బిగపట్టాను. రెండు పెదిమలు నొక్కిపెట్టాను. పిడికిళ్లు బిగదీసాను. కాని నోట్లో మాట, అప్పుడే పట్టుబడిన పక్షిలాగ టపటపమని కొట్టుకుంటున్నది. కాళ్లు నేలకేసి తొక్కిపెట్టాను. కాని...మాట అన్నట్లే అనిపిస్తున్నది. తల తిరిగి పోతున్నది. కళ్లు సరిగ్గా కనిపించటం లేదు. పక్క వాడితో ఏదన్నా మాట్లాడితే బాగుండు ననిపించింది. కానీ ఏం మాట్లాడను? ఏ మడగను? ఇది ఏం నాటకమని ఎట్లా అడగను? వాడు నన్ను పిచ్చివాణ్ణిగా, బుద్ధిహీనుడిగా కట్టెయ్యడూ? పోనీ బయటకు వెళ్ళిపోతే? నేను కూర్చున్న పక్క తలుపు బయట గడిపెట్టున్నది ఇక ఈ మనుషుల మోకాళ్ళ నన్నిటినీ తప్పించుకొని అవతల గేటు దగ్గరి కెళ్లాలి. ఐనా లేచాను. లేవంగానే నాలో పటుత్వం తగ్గిపోయింది. మనిషిని తేలిపోయాను లేవంగానే స్వేచ్ఛ వచ్చినట్లయింది. ఎక్కడ్నుంచో గట్టిగా, సముద్రపు హోరులాగా, 'హాలు నిప్పంటుకున్నది' అని వినిపించింది. డ్రామాలో కృష్ణుడు తులసిమొక్క పెట్టకముందే స్టేజీ మీదికి గంతేసాడు. నారదుడు తన తంబురాని హార్మోనిస్టు మొహానికి గిరవాటేసి భజన చెయ్యటానికి సైడ్ కర్టెన్స్‌లోకి దూకాడు.

సత్యభామ చీర చేత్తో పట్టుకొని గ్రీన్ రూము పొలిమేరల్ని కావలించుకుంది. చెల్లాచెదరౌబోతున్న జనం హాలు నిప్పంటుకోలేదని చూసి, నా చుట్టూ చేరటం మొదలుపెట్టారు. నాకు భయమేసింది. నన్ను చూసి భయపడినవాళ్లు కూడా జనంలో వున్నారు. మన వీధివాళ్లు కూడా అక్కడ్నే వున్నారు. రెండు ఎఱ్ఱటి టోపీలు కనిపించినై. వొళ్లు జలదరించింది. కాస్సేపటికల్లా 'పిచ్చివాడు' 'పిచ్చివాడు' అంటూ అరుపులు వినిపించినై. రెండు చేతుల్నీ ఇద్దరు ఎఱ్ఱ టోపీలు పట్టుకున్నారు. అప్పుడుగాని తెలిసిందిగాదు ఆ అరుపు నా నోట్లోనుంచి వచ్చింద. నరాల దుర్బలత...' అంటూ నిట్టూర్పు విడిచి, కళ్లని షెల్లీ మీదికి తిప్పాడు. కాళ్లు ఇంటికి లాగినై.

వాడి పిచ్చిని గురించి సందేహం లేదంటే సందేహం లేదన్నారు మా వీధిలో వాళ్ళు.

# రాత్రీ పగలూ

రచన: తురగా హనుమంతరావు

రాత్రి భాగమా! రావే — రావే
పున్నమ రాత్రీ! రావే — రావే
వసంత కాలపు వెన్నెల రాత్రీ!
మంచిదానవే నామాట వినే—
మా కిరువురకూ పొందును గూర్చి
చీకటి తెరలో చాటుగ దాచి
ప్రేయసి మోమును వెన్నెలలోన
చూడనివ్వవే — సరదా నా కది.
పాపపు పగలా! పోవే — పోవే
ఉండి మాత్ర ముపయోగ మేమిటే?
కావాలని నినుకోరే దెవరే?
పో! యన వెంటనె పోరాదూ?
వసంత కాలపు వెన్నెల రేయీ!
వచ్చిన వెంటనె వెళ్లెదనందువు
యెప్పటికప్పుడు యేటి మాటలే?
తగునా నీకిది? — ధర్మము గాదే.
ఛో! ఛో! పోతే పాపపు పగలా!
వచ్చుచుంటివా? వద్దనుచున్నను
సిగ్గు లేదటే? చెప్పుట నీకే—
.............

# కుటుంబ నిఘంటువు

ఉదయం: — పురుషులకు 6 ఘంటలకు, స్త్రీలకు 7 ఘంటలకు.

కాఫీ: — ఉదయమున మనము చేసి భార్యకు యిచ్చు ద్రవపదార్థము.

నీళ్లు: — ఉదయమున మన పాలుతో కలిసేది.

హోటల్: — భార్యకు తెలియక పోవు చోటు.

ఇంటి లెక్క: — పురుషులకు తెలియదు.

చేతులు: — భార్యకు యెదుట కట్టి నిలుచుటకుగాను సృష్టించిన అవయవములు.

రచ్చలు: — స్త్రీలచే ప్రారంభింపబడి పురుషులచే నిలుపబడును.

జీతము: — నెలంతయు కష్టపడి పనిచేసి దీనిని తీసుకొనుటకే మనకు అధికారం. ఖర్చు పెట్టుటకు స్త్రీలకు.

చిల్లర: — స్త్రీల వద్దనుండి తీసుకొనవలయును.

భార్య: — మనము తెచ్చు జీతమును అధికారముచే దీసుకొను దేవత.

— యస్. వరదాచారి.